

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం 10 జూలై 2024 పేజీలు 8

# నిర్దేశిత గడువులోగా...
# ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

- మహిళా శక్తి కింద ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకునేలా చర్యలు
- పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి
- విద్యార్థుల ఏకరూప దుస్తులు, పాఠ్యాంశ పుస్తకాల పంపిణీ పూర్తి
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు
- పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం దిశగా ప్రత్యేక శ్రద్ద వహించాలి
- ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు

మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు.

వివరాలు 2లో

జేఎన్టీయూ ఘటన పై...

# దామోదర్ ఆగ్రహం

విచారణ చేపట్టి.... కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోండి
అదనపు కలెక్టర్‌కు ఆదేశించిన మంత్రి దామోదర



అందోల్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కాలేజ్ క్యాంటీన్ సాంబార్ లో ఎలుక వచ్చిన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక ఆర్డిఓ, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులను తక్షణమే కళాశాలకు వెళ్లి విచారణ చేపట్టి వెంటనే నివేదిక ను సమర్పించాలని అధికారులను సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా సంబంధించిన కాంట్రాక్ట్ పై చర్యలు చేపట్టాలని, అలాగే, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో ఉన్న బోర్డింగ్, హాస్టలను , క్యాంటీన్లను తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను తయారు చేసే నిర్వాహకులు లైసెన్స్ తప్పకుండా తీసుకోవాలని, ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని సంస్థల లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం హోటల్స్, రెస్టారెంట్స్ తో పాటు బేకరీలు, బోర్డింగ్, హాస్టల్స్, క్యాంటీన్లు, ఆహార పదార్థాలు తయారు చేసే నిర్వాహకుల పై నిఘా ఉంచాలన్నారు.



## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలసిన ఎమ్మెల్యే

వివరాలు 2లో

# సీజనల్ వ్యాదుల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



వివరాలు 8లో

# ఫోటోలకు ప్రైవసీ
# ఏర్పాటు చేసుకోవాలి

## సిపి అనురాధ




వివరాలు 4లో

సూర్య

బుధవారం 10
జూలై 2024

# హత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తులు అరెస్ట్

## జహీరాబాద్ సిఐ రాజబోయిన రవి

జహీరాబాద్ మేజర్ న్యూస్; సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో హత్య నేరానికి పాల్పడిన వ్యక్తులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు జహి రాబాద్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజబోయిన రవి తెలిపారు. కోహీర్ పరిధిలోని మద్రి గ్రామానికి చెందిన దిగ్వాల్ రామరాజు ( 32) వద్ద టెంట్ హౌస్ సామాన్లు ఉద్దేర తీసుకొని అట్టి డబ్బుల అడిగినందుకు అన్నదమ్ములు అయిన .నాయికిని జగనాథం (46), వ్యాపారం (వెల్డర్), నాయికిని శ్రీనివాస్ ( 37 ), మద్రి గ్రామం, కోహీర్ మండలం, సంగారెడ్డి జిల్లా దిగ్వాల్ రామరాజుపై హత్య ప్రయత్నం చేసి తలపై బలమైన రక్తగాయలు కలుగాచేసినారు. ఇట్టి కేసు యందు సి ఐ రాజబోయిన రవి జహీరాబాద్ టౌన్ దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు జయ రాబాద్ పోలీస్



సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజబోయిన రవి తెలిపారు.

# ప్రయాణికులకు ఎలాంటి హాని జరగకుండా సురక్షితంగా ఆటోలు నడపాలి

## ఆటో డ్రైవర్లకు సూచించిన సీఐ

## మై సేఫ్ ఆటో అనే స్టిక్కర్ ని ప్రతి ఒక్క ఆటో కి అమర్చాలి.



ఝరాసంగం మేజర్ న్యూస్ : జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలంలోని పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం సాయంత్రం ఎస్సై రాజేందర్ రెడ్డి వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి తనిఖీల యొక్క ముఖ్య కారణం ఆటో నడిపే వ్యక్తులు ప్రయాణికులకు ఎలాంటి హాని జరగకుండా సురక్షితంగా ఆటోలు నడపాలని తగు సూచనలు ఆటో డ్రైవర్లకు ఇవ్వడం జరిగింది.అలాగే మై సేఫ్ ఆటో అనే స్టిక్కర్ ని ప్రతి ఒక్క ఆటో కి అమర్చుకొని వాహనాలను నడుపుకోవాలని ఆటో డ్రైవర్లకు చెప్పడం జరిగింది. అదేవిధంగా వాహనాలు నడిపే సమయంలో మద్యపానం స్వీకరించకూడదని సూచించడం జరిగింది. వాహనాలు నడిపే వ్యక్తి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది వాహనాలను నడపవలెను అని చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రయాణికులకు ఎలాంటి హాని ఉందని తెలిసినా వెంటనే ప్రతి ఒక్క ఆటో పైన ఏర్పరిచిన స్టికర్ని స్కాన్ చేయడం స్కాన్ చేయడం ద్వారా ఆటోడ్రైవర్ యొక్క పూర్తి వివరాలు రావడం జరుగుతుంది. కాబట్టి ప్రయాణికులు ఇట్టి స్కానర్ ద్వారానే తక్షణమే కంప్లైంట్ చేయడం జరుగుతుందని ఎస్సై రాజేందర్ రెడ్డి సూచించడం జరిగింది.

# నిర్దేశిత గడువులోగా...

# ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

*మొదటిపేజీ తరువాయి...*

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు అవసరమైన మేర మొక్కలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మహిళా శక్తి కార్యక్రమంలో ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదుక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు , మహిళా సంఘాల చే విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టడం నిర్వహించామని, ప్రస్తుతం క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 936 నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉందని, వీటిలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి , అర్హత గల మహిళల గుర్తింపు, వారి శిక్షణ, రూ. 2.5 లక్షల బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు.జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, క్యాంటిన్ లలో నాణ్యమైన పదార్ధాలు వినియోగించాలని సూచించారు. మహిళా శక్తి కింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా ల ద్వారా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వీలైనంత మేర మహిళలను మహిళ సంఘాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర నూతన మహిళా సంఘాల ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా సంఘాల జిల్లా సమాఖ్య సమావేశం, మండల సమాఖ్య సమావేశాలు రెగ్యులర్గా నిర్వహించాలని ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు.వానకాలం ప్రారంభమై మంచి వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మల్లేరియా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్దతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరంజిల్లా అధికారులతో సమావేశమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమెదక్ జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్నిసమర్థవంతంగా నిర్వహించాలనిఏవెన్యూ ప్లాంటేషన్ బండ్ ప్లాంటేషన్, కెనాల్ వర్క్ ప్లాంటేషన్ జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ద్వారా లొకేషన్స్ గుర్తించి మండల అభివృద్ధి అధికారులకు టార్గెట్ నిర్దేశించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల ద్వారా ప్రాధాన్యత క్రమంలోపూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రజాపాలన సేవా కేంద్రాలనుప్రణాళిక అబద్ధంగానిర్వహించి ప్రజలు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు మహిళా శక్తి కేంద్రాలపై జిల్లా మహిళా సమైక్యతో

సమావేశ నిర్వహించుకుని మహిళా సమైక్య క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి ,సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు జిల్లాకు ,మండలానికి ఒక పెద్ద యూనిట్ నెలకొల్పుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు వీటన్నిటికీ ప్రాపర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. .సీజనల్ కండిషన్స్ లో భాగంగా ఎరువులు పురుగు మందులు కొరత జిల్లాలో లేకుండా చూడాలని ఆన్లైన్ ఆఫ్ లైన్ ఎంట్రీలు లెక్కలు సరిగా నిర్వహించాలని వర్షపాత నమోదుసరిచూసుకోవాలనిజిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. చెప్పారు సీజనల్ వ్యాధులపై ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ సమన్వయంగా వ్యవహరించి ఫ్రైడే ఫ్రైడే పాటించాలని, మండల ప్రత్యేక అధికారులుతప్పనిసరిగా ఫ్రైడే డ్రైడేలో పాల్గొనాలని నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమలు లార్వాలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు .డెంగ్యూ మలేరియా రహిత జిల్లాగా మెదక్ జిల్లా అని తీర్చిదిద్దాలని ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేయాలని చెప్పారు.ఇందుకుగాను ఆశా, పంచాయతీ సెక్రెటరీ బాధ్యతగా పనిచేయాలన్నారు.విద్యార్థులకు ఏకరూప దుస్తులు,నోట్బుక్స్ టెక్స్ట్ బుక్స్ వెంటనే పంపిణీ జరగాలని, జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఉద్యోగుల ట్రాన్స్ఫర్స్ విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ ప్రాధాన్యత క్రమంలో వ్యవహరించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు మెదక్ ఆర్డీవో రమాదేవి,తూప్రాన్ ఆర్డిఓ జై చంద్ర రెడ్డి,నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ ఎమ్మార్వోకి వినతి పత్రం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మానగర్ కి వెళ్లే రోడ్డు ను సర్వే చేసి మున్సిపల్ రికార్డ్ పరంగా రోడ్లను గుర్తించాలని కోరుతూ తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉప తాసిల్దార్ విశ్వేశ్వర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్ రోడ్డు అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ రమణ మాట్లాడుతూ తెల్లాపూర్ మై ఫెయిర్ మీదగా ఉస్మాన్ నగర్ వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. ఈ మార్గం లోనిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. అధికారులు సగం వరకే రోడ్డు వేసి వదిలేశారని వివరించారు. దీనిపై రెవెన్యూ అధికారుల స్పందించి ఈ మార్గంలో సర్వే చేసి మున్సిపాలిటీ రికార్డు పరంగా రోడ్డుని గుర్తించి రోడ్ల అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ని కలసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నీ మంగళవారం కలిసినా శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి నారాయణఖేడ్ ప్రజాలు బస్సులు లేక ఇబ్బంది పడుతున్నారని ఇప్పుడున్న బస్సులు సరిపోవట్లేదని ప్రజలు తమ రోజు వారీ పనులు కూడా బస్సులేక చేసుకోవడం ఇబ్బందిగా ఉందని గత ప్రభుత్వం నియోజకవర్గంలో బస్సు సౌకర్యాలను అసలు పట్టించుకోలేదని మంత్రి కి వివరించారు ప్రజల సమస్య తీరాలంటే కనీసం 25 నూతన బస్సులు మంజూరి తో పాటు డ్రైవర్లు మరియు కాండక్టర్ లను భర్తీ చేయాలని విన్నవించారు దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి బస్సుల ఏర్పాటు తొందరలోనే చేస్తానని మరియు డ్రైవర్స్ మరియు కాండక్టర్లను టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా నియామకాలు చేస్తామని తెలిపారు.

3

# రామాయంపేట మోడల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

నిల్వ ఉన్న ఉప్మా రవ్వ  అల్పాహారం తో
విద్యార్థులకు అస్వస్థత 20 మంది
విద్యార్థులు ఆస్పత్రిలో చేరిక.
పాఠశాల అధికారుల నిర్లక్ష్యమే కారణం.
విద్యార్థులను పార్మర్శించిన డీఈవో రాధా
కిషన్ ఆర్డీవో రమాదేవి,,



రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి తెలంగాణ మోడల్ హాస్టల్ కాలేజీలో మంగళవారం రోజు  ఉదయం ఉప్మా అల్పాహారం తీసుకున్న అనంతరం 17 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయ్యి అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా డిఇఓ రాధా కిషన్, ఆర్డీవో రమాదేవి, జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో అనిలా రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థులను వారు పరామర్శించారు. అనంతరం కోమటిపల్లి మోడల్ హాస్టల్ కు ఆర్డిఓ వెళ్లి పరిసరాలను మరియు అక్కడ వంటగదిని ఆమె పరిశీలించారు. అలాగే హాస్టల్ విద్యార్థులతో కలసి ఆమె భోజనపంక్తిలో కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్వస్థతకు గురైన మోడల్ హాస్టల్ విద్యార్థులకు అల్పాహారంలో ఫుడ్ పాయిజన్ జరిగిందని కొందరు విద్యార్థులు తమకు చెప్పడం జరిగిందన్నారు. హాస్టల్లో విద్యార్థులకు ఆహారం పెట్టడంలో హాస్టల్ ప్రిన్సిపాల్ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. ఈ అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులకు ఆమె సూచించారు. ఆమె వెంట జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అనిలా, మండల వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ, మండల తహసిల్దార్ రజనీకుమారి, సూపర్వైజర్ శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీల్లో ఎస్‌జిటి ఖాళీలన్నీ చేపట్టాలని డిమాండ్ చేస్తూ టిఆర్‌టిఎఫ్ నిరసన

## జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ కుమార్




రామాయపేట మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ బదిలీల్లో ఎస్జీటీ తత్సమాన ఉపాధ్యాయ ఖాళీ పోస్టులన్నీ ఓపెన్ చేయాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ టి ఆర్ పి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ కుమార్ లేఖ సమర్పించింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపదోన్నతు లలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందని, తిరిగి బదిలీలలో కూడా తీవ్ర నష్టం జగుతున్నదని, పరిశీలించి వెంటనే అన్ని ఖాళీలు బదిలీ పొందు ఉపాధ్యాయులకు చూపెట్టాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ గారి కోరడం జరిగిందన్నారు. త్వరలో డీఎస్సీ ఉన్నందున మిగతా కాలేజీలలో నూతన ఉపాధ్యాయులు చేరే అవకాశం ఉన్నదని, ప్రస్తుతం సీనియర్ సర్వీస్ ఉపాధ్యాయులకు అన్ని ఖాళీలు లను భర్తీ చేయాలని అన్నారుముఖ్యమంత్రివర్యులు ప్రతి పాఠశాలలకు ఉపాధ్యాయిన్ని కేటాయిఇస్తానని చేసిన వాగ్దానానికి భిన్నంగా పాఠశాల విద్యాశాఖ వేకెన్సీ లు చూపడం లేదని పేర్కొన్నారు. ఎస్ జి టి లకు జరుగుతున్న నష్టం పై నిరసన తెలియజేస్తూ సోమవారం నల్ల బ్యాడ్జీలతో  విధులకు హాజరౌతా మనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి ఐలయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐరేని రవీందర్ గౌడ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మోహన్ రామాయంపేట మండల అధ్యక్షులు ఇంద్రసేనా చారి, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ నిజాంపేట మండల అధ్యక్షులు నవీన్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ హాస్టల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉపతహసిల్దార్‌కు వినతి

## ఎస్ఎఫ్ఐ పటాన్ చెరు డివిజన్ కన్వీనర్ రవికిరణ్

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ఎస్సీ హాస్టల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ పటాన్ చెరు డివిజన్ కన్వీనర్ రవి కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సమస్య లను వెంటనే పరిష్కరించాలంటూ ఉప తాహసిల్దార్ కార్తీక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కన్వీనర్ రవి కిరణ్ మాట్లాడుతూ పటాన్ చెరు లోని ఎస్సీ హాస్టల్ లో అనేక సమస్యల వలయంలో సతమత మవుతున్నారన్నారు, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, విద్యార్థులు గత 3నెలలు క్రిందట బోర్ రిపేరు అయినప్పటికీ ఇంత వరకు దాన్ని బాగు చేయలేదనన్నారు, హాస్టల్ కి ప్రహరీ గోడ లేకపోవడం వల్ల బైట వక్తులు వస్తూ పోతుండడం వలన చాలా ఇబ్బంది అవుతుందని అన్నారు, పందులు, కుక్కలు, పాములు విష సర్పాలు వస్తున్నాయని వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 2నెలలు గడుస్తున్నా ఇంత వరకు విద్యార్థులకి దుప్పట్లు, ట్రంక్ పెట్టెలు ఇవ్వలేదని వాపోయారు. హాస్టల్ లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హాస్టల్లో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో  భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుకారం, అర్జున్, భాస్కర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఫోటోలకు ప్రైవసీ ఏర్పాటు చేసుకోవాలి

## సిపి అనురాధ




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సోషల్ మీడియాలో ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోలు పోస్ట్ చేయరాదని సిపి అనురాధ మంగళ వారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. డిపి గా కూడా పెట్టుకోవద్దని,డిపి గా పెట్టుకుంటే ఆ ఫోటోకు లాక్ చేయాలని సూచించారు. ఈ మధ్యకాలంలో చాలామంది ఫ్యామిలీ ఫోటోలు పిల్లల ఫోటోలు సరదాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు, సైబర్ నేరగాళ్లు యాక్ చేసి రకరకాల వాడుకుంటున్నారు, జాగ్రత్త తల్లి కూతుళ్ళ అనుబంధం పై కొందరు యూట్యూబర్లు  చేసిన అసభ్య కామెంట్స్ పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయము అందరికీ తెలిసిందే, మీ పిల్లల కుటుంబ సభ్యుల ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. ఫోటోలకు ప్రైవసీ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కొన్ని కొన్ని సందర్భాలలో మీ స్నేహితులు  మరియు సన్నిహితులు మనకు పడిరానివారు  వాటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని ,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా బాధ్యతగా ఉండాలని తెలిపారు.

# భారతీయ జనత పార్టీ నాయకులకు కుటుంబసభ్యులకు ఇదే ఆహ్వానం





సదాశివపేట సూర్య మేజర్ : భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులకు రేపు బుధవారం నాడు ఎన్ గార్డెన్ యందు మధ్యాహ్నం 2:30గంటలకు నూతనంగా ఎన్నికైనటువంటి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ప్రమాణ స్వీకారం తరువాత మొట్టమొదటిసారిగా మన సదాశివపేటకు విచ్చేస్తున్న శుభ సందర్భంగా సదాశివపేటలో ఉన్నటువంటి బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పార్లమెంట్ అసెంబ్లీ నాయకులు, పట్టణ అనుబంధమోర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పట్టణ పార్టీ తరఫున పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు పట్టణ ప్రధానకార్యదర్శి కూచిన సతీష్ తెలియజేయడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలో పరిశుద్ధ కార్మికులను వెంటనే పునరుద్ధరించాలి

## టీఆర్ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు  ఐరేని రవీందర్ గౌడ్



రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ కార్మికులు లేకపోవడంతో హెడ్ మాస్టర్ లకు పాఠశాలల నిర్వహణ ఇబ్బందికరంగా తయారైంది. టిఆర్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు బోధన పట్ల జాగ్రత్తలు తీసుకోవాలంటే హెడ్ మాస్టర్ కి పాఠశాల పరిశుభ్రత విషయంలో గతంలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ కార్మికులను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు .

# నత్త నడకన గ్రామపంచాయతీ నిర్మాణ పనులు

- అంగన్వాడి, రైతు వేదిక, అద్దె భవనాల నుండి పరిపాలన.
- గ్రామపంచాయతీ పక్క భవనాలు లేక తీవ్ర ఇబ్బందులు.



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని లద్నూర్, వంగపల్లి గ్రామాలలో పరిపాలన సౌలభ్యం కోసం గత ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం నిధులు వెచ్చించినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో భవనాల నిర్మాణాలు నత్త నడకన సాగుతున్నాయి. లద్నూర్ గ్రామపంచాయతీ పాత భవనం కూల్చివేసి నూతన భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు భవన నిర్మాణం పూర్తికాలేదు. వంగపల్లి గ్రామంలో పాత గ్రామపంచాయతీ భవనం 18 నెలల క్రితం కూల్చివేసి ఇప్పటివరకు భవన్ నిర్మాణం పూర్తి కాలేదు. నాటి నుండి నేటి వరకు గ్రామపంచాయతీ భవనాలు లేకపోవడంతో గ్రామాల్లో పరిపాలన సౌలభ్యం కుంటిపడిపోతుంది. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి అధికారులు పరిపాలన సౌలభ్యాన్ని సాగించాల్సింది పోయి అంగన్వాడి రైతు వేదిక భవనాల నుంచి కొనసాగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి వెంటనే నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో నిర్మించే విధంగా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని త్వరితగతిన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని గ్రామస్తులు అధికారులు కోరుతున్నారు. రైతు వేదిక అంగన్వాడి భవనాల్లో పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు వచ్చి వారి పనులు పూర్తి చేసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయి. దూల్మిట్ట నూతనంగా ఏర్పడ్డ హనుమ తండా దుబ్బ తండ రెడ్యానాయక్ తండ గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు లేక అద్దె భవనాల నుండి పరిపాలన సౌలభ్యాన్ని కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడ్డాయి. నూతన గ్రామ నూతన భవనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రామపంచాయతీ భవనాలు నిర్మించాలని నూతన గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు తదితరులు కోరుతున్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

కలెక్టర్ అధ్యక్షతన పిసిపిఎన్ డిటి చట్టంపై సమీక్ష.
లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే లక్ష జరిమానా... ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష.

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన లింగ నిర్ధారణ చట్టం పైన జిల్లా స్థాయి,మల్టి మెంబర్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలో పిసి పిన్-డిటి చట్టం అమలు పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు 125 స్కానింగ్ సెంటర్స్ అనుమతిలో ఉన్నాయి, కొత్తవి 11 సెంటర్లు ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు రెన్యువల్ కోసం 13 సెంటర్లు దరఖాస్తు చేసినట్లు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రి దేవి తెలిపారు.లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా లింగ నిర్ధారణ తెలియచేసినట్లైతే అందుకు 3 స. నుండి 5స. వరకు జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకి జరిమానా వేయించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా లింగ నిర్ధారణ తెలియచేసినట్లైతే జిల్లా వైద్య శాఖాధికారికి తెలియచేయాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీని పర్యవేక్షనకై జిల్లా కమిటీ సభ్యులతో టాస్కోర్సు కమిటీ ఏర్పాటు చేసి వివిధ స్కానింగ్ సెంటర్లను తనికీ చేయాలనీ అలాగే డెకాయ్ ఆపరేషన్స్ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్వోను ఆదేశించారు. ప్రజలలో అవగాహనా కలిగించేందుకు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని మరియు ఈ ఆక్ట్ పై అవగాహన కొరకు కళాశాలలో, ఆరోగ్య సిబ్బందికి, ఐసిడియస్ సిబ్బందికి డ్వాక్రా గ్రూప్, ఆరోగ్య మహిళా సంఘాలకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశం లో పిసి పిన్ - డిటి స్టికర్స్ ఆవిష్కారణ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్పీ రూపేష్, రెడ్ క్రాస్ ఛైర్మన్ వనజ రెడ్డి, డిప్యూటీ డియం హెచ్ఓ డా. నాగ నిర్మల, పిఓ యం సి హెచ్ డా. మనోహర్ రెడ్డి, డెమో ప్రసాద్ వీర కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్





అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుల సూచన మేరకు జూలై 9 తేదీన అమీన్ పూర్ మండల్ తాసిల్దారు కి అమీన్ పూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వినిత పత్రం ఇవ్వడం జరిగింది. యొక్క కార్యక్రమం అమీన్ పూర్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ మరియు కిసాన్ మోర్చా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆదెలి రవీందర్. సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి. అమీన్ పూర్ బిజెపి మండల అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది కాబట్టి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అమీన్ పూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసనలు తెలుపుతూ స్థానిక మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్ గోరికాడి శ్రీకాంత్ సీనియర్ నాయకులు అంజిరెడ్డి. శ్రీహరి. మహేందర్. బూత్ అధ్యక్షులు కృష్ణా గౌడ్ రాజేందర్ రెడ్డి .కుమార్. రాజేందర్ బూతు ప్రధాన కార్యదర్శులు రొయ్యల వెంకటేష్. వీరాంజనేయులు. మరియు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ డిమాండ్స్ 1) కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణాన్ని బేషరతుగా మాఫీ చేయాలి. 2) కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్ రబీ కలుపుకొని 15 వేల రూపాయల ఆర్థిక తోడుపాటును అందించాలి. 3) కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15000 రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి. 4) వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12,000 సంవత్సరానికి వెంటనే అమలు చేయాలి 5) తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజనను వెంటనే అమలు చేయాలి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు.

# మాతృ, శిశు మరణాలపై సమీక్ష





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరం లో మంగళవారం మాతృ, శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కల్లెక్టరు క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు . ఇప్పటివరకు 23 -24 సంవత్సరా నికి గాను 27 కేసులు నమోదయ్యాయి, దాంట్లో ఒకటి నాన్ ఎండిఆర్ కేసు. 27 కేసులను రివ్యూ చేశారు . మెడికల్ డిపార్ట్మెంట్ అధికారులతో 40% అనగా 10 కేసులను కలెక్టర్ రివ్యూ చేశారు , హై రిస్క్ కేసులు ముందుగానే గుర్తించి, జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న ప్రత్యేక వైద్య నిపుణుల దగ్గరికి ఆశా కార్యకర్తలు తీసుకెళ్ళాలి అని అన్నారు.గర్భిణీ మహిళల ఆరోగ్య పై ఏ యెన్ ఏం లు , ఆశా కార్యకర్తలు అవగాహనలు కల్పించాలని అన్నారు . వైద్య అధికారులు కేసులను జిల్లా హాస్పిటల్ కు రెఫెర్ చేసినపుడు డాక్టర్ కి ఫోన్ లేదా మెసేజ్ రూపం లో పేషంట్ వివరాలు తెలియజేయాలన్నారు. అన్ని హై రిస్క్ కేసులు డెలివరీ అయ్యే వరకు సిబ్బంది సమన్వయము తో పని చేయాలని తెలిపారు. సెప్సిస్ వల్ల మరణాలు ఎక్కువగా జరిగినందున ప్రసూతి సమయంలో హాస్పిటల్ సిబ్బంది, ఏఎన్ఎం హైజినిక్ కండిషన్, స్టేరియల్ కండిషన్స్ మెయింటెన్ తప్పక చేయాలని , ఇక మీదట మాతృ మరణాలు జరగకుండా చూడాలని స్టాఫ్ ను హెచ్చరించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం లు ప్రభుత్వ ఆసుపత్రి లోని గైనకాలజిస్టు చేకప్ లు తప్పక చేయాలని, హిమగ్లోబిన్ పర్సంటేజ్ చెక్ చేసి పది పర్సెంట్ కంటే ఎక్కువ ఉండేటట్లు చూడాలని ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే రిఫరల్ చేయాలి.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డా'గాయత్రి దేవి , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ అనిల్ , డి ఏం ఓ ప్రసాద్ , హెచ్ ఓ డి, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్ చెరు సూపర్డెంట్లు, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలి

జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి
ఉపతోహసిల్దార్ కార్తీక్ కు వినతి
పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ను విడుదల చేయాలని పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలంటూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలంటూ మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఉప తహసిల్దార్ కార్తీక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్షిప్ రాక ఫీజ్ రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఇవ్వక ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేనట్టు ఉందన్నారు . స్కాలర్షిప్ ఇవ్వకపోతే విద్యార్థుల డ్రాపోర్ట్స్ పెరుగుతున్నాయి అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలన్నారు. ప్రభుత్వం మాట ఇచ్చి నెరవేర్చలేక పోయిందన్నారు. దాంతో పాటుగా సంక్షేమ హాస్టల్లో ఉన్నటువంటి కనీసం మౌలిక వసతులు కల్పిస్తూ సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఉన్న విద్యారంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రవేట్ స్కూల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామనీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, సిద్దేశ్వర, బన్నీ, నితిన్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం అధ్యాపకుడికి డీఆర్డీవో పరిశోధనా ప్రాజెక్టు

పటాన్ చెరు మేజన్ న్యూస్ ; హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సెన్స్, రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.దుర్గా భాస్కర్ యమజాలకి రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో)లోని డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీ మేనేజ్మెంట్ (డీఎఫ్ఎం) ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.



ఎన్-మిథైల్ పాలీ?5 వినైల్ టెట్రాజోల్ ఎనర్జిటిక్ బెండర్ను కలిగి ఉన్న ఆక్సిరేన్ యొక్క సింథటిక్ మార్గం అభివృద్ధి' పేరిట చేపడుతున్న ఈ పరిశోధన ప్రాజెక్టు 30 నెలల వ్యవధిలో పూర్తిచేయాలని డీఎఫ్ఎం వర్గాలు స్పష్టీరించినట్టు తెలిపారు. డీఆర్డీవో ఇండస్ట్రీ అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ (డీఐఏ-సీనోఈ) - యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పథకు కింద ఈ పరిశోధనకు గాను రూ.42.90 లక్షల గ్రాంటును మంజూరు చేశారని, డాక్టర్ దుర్గా భాస్కర్ ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకుడిగా వ్యవహరిస్తారన్నారు. ఎమ్మెస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ)లో ప్రథమ శ్రేణి ఉత్తీర్ణతతో పాటు ఒక ఏడాది అనుభవం ఉన్న వారు ఈ ప్రాజెక్టులో ప్రాజెక్టు అసోసియేట్ (పీఏ)గా పనిచేయవచ్చని, వారికి నెలకు రూ.31 వేలతో పాటు ఇంటి అద్దెతో ఫెలోషిప్ లభిస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం డాక్టర్ దుర్గా భాస్కర్ ను 94927 17834లో సంప్రదించాలని, లేదా byamajal@gitam.edu కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.డీఆర్డీవో నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ దుర్గా భాస్కర్ను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా తదితరులు అభినందించి, గడువులోగా పరిశోధనను పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జేఎన్టీయూ సుల్తాన్పూర్ కళాశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ ).

## కళాశాలలో శానిటేషన్ పరిస్థితిపై అసంతృప్తి.

## కాంట్రాక్టర్ పై ఆగ్రహం. వంట ఏజెన్సీని మార్చాలని యజమాన్యానికి ఆదేశం.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి మంగళవారం సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జెఎన్టియు కళాశాలలో చట్నీలో ఎలుక తిరగడం పై సోషల్ మీడియాలో వచ్చిన కథనంతో పాటు, కళాశాల విద్యార్థులు కళాశాలలో భోజనం సరిగా ఉండడం లేదని, శానిటేషన్ పరిస్థితి సరిగా లేదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కి ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ కళాశాలలో శానిటేషన్ పరిస్థితి భోజనాల





రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. కళాశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంట ఏజెన్సీ నిర్లక్ష్యం కారణంగా వంటగది శుభ్రంగా లేకపోవడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని వెంటనే ఏజెన్సీని కాంట్రాక్టు ను రద్దు చేయాలనీ కళాశాల యజమాన్యానికి అదనపు కలెక్టర్ సూచించారు. వెంటనే కళాశాలలో శానిటేషన్



పరిస్థితిపై విచారణ జరపాలని అధునపు కలెక్టర్ ( రెవెన్యూ) మాధురిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అదనపు కలెక్టర్ మాధురి మంగళవారం కళాశాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు భోజనాల తయారుచేసే వంటగది అపరిశుభ్రంగా ఉండడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని గుర్తించారు. . కళాశాలలో శానిటేషన్ పరిస్థితి బాగా లేకపోవడం, కిచెన్ అపరిశుభ్ర వాతావరణం పరిస్థితి పై కార్యక్రమం పై దృష్టి పెట్టడంతోపాటు నైపుణ్యం గల వంట సిబ్బందిని ఏర్పాటు చేయాలని కళాశాల యాజమాన్యానికి ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమం లో అందోల్ ఆర్డీఓ పాండు, జె ఎన్ టి ప్రిన్సిపల్ నర్సింహా ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేంధర్ , సంబంధిత అధికారులు , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జులై 13న. ఎన్ పి అర్ డి సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు జయప్రదం చెయాలి

## దుబ్బాక లో కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

## వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి




దుబ్బాక మేజర్ న్యూస్: వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్ పి అర్ డి ) జులై 13న సిద్దిపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దుబ్బాకలో కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎన్ పి అర్ డి జిల్లా అధ్యక్షులు ఎం డి సాజీద్ మాట్లాడుతూ 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.21శాతం మంది వికలాంగులు ఉన్నారని, ఘనంకల రిపోర్ట్ ప్రకారం 19 శాతం మంది చూపు, వినికిడి లోపం కలిగి ఉన్నారని, 8శాతం మంది బహుళ వైకాల్యం కలిగి ఉన్నారని అన్నారు.76శాతం మంది గ్రామీణ ప్రాంతంలో,24శాతం మంది పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ప్రభుత్వయేతార సౌకర్యాలు వికలాంగులకు అందడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులు ఉంటే పెన్షన్స్ కేవలం 5.75లక్షల మందికే వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి,ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలని అన్నారు.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని నిర్ణయం చేసిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.పెండింగ్ లో ఉన్న వివాహ ప్రోత్సాహకం నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు.సామూహిక ప్రాంతాలన్నీ అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసి 4 ఏండ్లు అవుతున్న ఎలాంటి పురోగతిలేదన్నారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.మానసిక, అంటీజం, హేమోఫిలియా, సికిల్ సెల్ కండరాల క్షినత వంటి వైఖల్యాలు కలిగిన వికలాంగుల సంక్షేమనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

## జులై 13న జిల్లా మహాసభ

ఎన్ పి అర్ డి సిద్దిపేట జిల్లా 3వ మహాసభ జులై 13న సిద్దిపేట పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.మహాసభల్లో జిల్లాలోని వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి నర్సయ్య, నర్సింలు, రవి, రాజయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సన్మానం



సంగారెడ్డి మేజర్ న్యూస్ :- సంగారెడ్డి జిల్లా కోర్టులో నూతనంగా ప్రభుత్వ న్యాయవాదిగా ఎన్నుకోబడిన సీనియర్ న్యాయవాది వైద్యనాథ్ పాటిల్ ను సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైద్యనాథ్ పాటిల్ ఈ అవకాశాన్ని పరిపూర్ణానీగా ఉపయోగించుకోవాలని అలాగే జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఫాల్గొన్నారు

# సమస్యల ప్రస్థావన.. సత్వర పరిష్కారానికై ఎమ్మెల్యే వినతి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : పెండింగ్ పనులను సకాలంలో పూర్తిచేయాలని, సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని, ప్రొటోకాల్ పాటించకపోతే సహించేది లేదని, వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై సత్వరం స్పందించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి కోరారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి జోనల్ కమీషనర్ కార్యాలయంలో అపూర్వ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కూకట్పల్లి నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో నెలకొనే సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చెరువులు, కుంటలలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడం ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాలాలలో పేరుకుపోయిన చెత్తా చెదారాలు మట్టిని తొలగించడం ద్వారా నాలాలు పొంగిపొర్ల కుండా మురుగునీరు పరిసర కాలనీలు, బస్తీలను ముంచెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హాయాంలో సుమారు వందకోట్ల రూపాయలకు పైగా నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులను మొదలుపెట్టడం జరిగిందన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్ పనులను పూర్తిచేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటంతో పాటు ఎప్పుడు పిలిచినా వచ్చేందుకు సిద్ధమని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. కూకట్పల్లి, మూసాపేట సర్కిళ్లకు చెందిన అధికారులు ఎవరైనా పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే బదిలీ చేసి కొత్తగా సమర్థవంతమైన అధికారులను నియమించాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ల ప్రోటోకాల్ విషయంలో ఏ చిన్న లోటుపాట్లకు తావులేకుండా చూడాలని జోనల్ కమీషనర్ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్న ప్రజా ప్రతినిధుల విషయంలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని ఓల్డ్బోయిన్పల్లి, బాలానగర్, ఫతేనగర్, మూసాపేట, అల్లాపూర్, బాలాజీనగర్, కేపీహెచ్బీకాలనీ, కూకట్పల్లి డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్లు ముద్దం నర్సింహ్మాయాదవ్, ఆవుల రవీందర్రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, సబీహా గౌసుద్దీన్, పగుడాల శిరీషాబాబురావు, మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణరావులు అందించిన వినతి పత్రాలను జోనల్ కమీషనర్ కు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కార్పొరేటర్లు సూచించిన స్థానిక సమస్యల పరిస్కారం కోసం నిధులను వెచ్చించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.

# రవీందర్ నగర్‌లో అధికారులు కూల్చివేసిన నిర్మాణాన్ని మళ్లీ నిర్మిస్తున్న నిర్మాణదారుడు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా స్థానికుల ఫిర్యాదుల మేరకు రవీందర్ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై పట్టణప్రణాళిక విభాగం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కూల్చివేతలు నిర్వహించారు. అయితే కొందరు నిర్మాణదారులు అధికారులు వెళ్లిన తరువాత రెండు రోజులకే అధికారులు కూల్చివేసిన నిర్మాణాలను మళ్లీ నిర్మిస్తున్నారని స్తానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఉన్నతాధికారులు మళ్లీ అక్రమ నిర్మాణాలపైన నిర్మాణదారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో బార్బెక్యూ నేషన్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రముఖ క్యాజువల్ డైనింగ్ రెస్టారెంట్ చైన్ బార్బెక్యూ నేషన్ హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో సత్య గ్రూప్స్‌లో మంగళవారం ప్రారంభమైంది. ఇది ప్రత్యేక లైవ్ గ్రిల్ అనుభవానికి ప్రసిద్ధి చెందినది. ఈ సందర్భంగా బార్బెక్యూ నేషన్ చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మిస్టర్ మన్సూర్ మెమన్ మాట్లాడుతూ హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో ఇది 13వ బఫెట్ రెస్టారెంట్ అన్నారు. భోజన ప్రియులను శాకాహారం, మాంసాహారం, కబాబ్‌లు, గ్రిల్డ్ డిలైట్‌ల శ్రేణి సంతృప్తిపర్చునుందని తెలిపారు. మాంసాహారుల కోసం ప్రసిద్ధ స్టార్టర్స్ అయిన సింగోరి చికెన్ టిక్కా, ధనారి ఫిష్ టిక్కా, సోయా చిల్లీ ప్రాన్స్, తందూరి టాంగ్రీ, చికెన్ సీక్ కబాబ్, అమెరికన్ ఫ్రైడ్ చికెన్ కలవన్నారు. డెజర్ట్ విభాగంలో మూంగ్ దాల్ హల్వా, గులాబ్ జామూన్, కేసరియా ఫిర్ని, ట్రిఫిల్ పుడ్డింగ్, ఫ్రూట్స్ క్యూబ్ మొదలైనవి ఉన్నాయన్నారు. హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలోని వైబ్రెంట్ కమ్యూనిటీకి బార్బెక్యూ నేషన్‌ను పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మా లక్ష్యం రుచికరమైన ఆహారాన్ని అందించడం అన్నారు.బార్బెక్యూ నేషన్ గురించి బార్బెక్యూ నేషన్ భారతీయ ఎఫ్%డ%బీ పరిశ్రమలో అగ్రగామిగా ఉంది. భారతదేశంలో లైవ్ ఆన్-ది-టేబుల్ గ్రిల్లింగ్, బఫే డైనింగ్ అనే కాన్సెప్ట్‌తో 'డీఐవై' వంటకాలను పరిచయం చేయడానికి ప్రసిద్ధి చెందింది. 2006లో ముంబైలో ప్రారంభమైంది. గత 18 సంవత్సరాలలో బార్బెక్యూ నేషన్ భారతదేశం, విదేశాలలో 194 అవుట్‌లెట్‌లతో 85 నగరాలలో విస్తరించి ఉంది. రెస్టారెంట్ చైన్ ఇంటరాక్టివ్ లైవ్ కౌంటర్‌లు, వివిధ రకాల కుల్ఫీలు, 'బార్బెక్యూ-ఇన్-ఎ-బాక్స్' అని పిలిచే ఒక ప్రత్యేకమైన డెలివరీ పోర్ట్‌ఫోలియోను పరిచయం చేసింది.

# శ్రీజగన్నాథ్ నర్సింగ్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రఘు ద్వివేది



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్ఃశ్రీజగన్నాథ్ రథోత్సవాన్ని పురస్కరించుకుని సిటీ కాలేజీ ముస్లింజంగ్ బ్రిడ్జిను అనుకుని ఉన్న చారిత్రాత్మకమైన శ్రీ జగన్నాథ్ నర్సింగ్ దేవాయంలో మఠ నిర్వాహకులు రఘు ద్వివేది మహరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఇక్కడి మఠానికి విచ్చేసి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహరాజ్ రఘు ద్వివేది మహరాజ్ భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.

# చెరువులు స్మశాన వాటికలు దురాక్రమణలకు గురికాకుండా కాపాడాలని వినతి



జీడిమెట్ల మేజర్ న్యూస్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.విజేందర్ రెడ్డిని మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని కుత్బుల్లాపూర్, మూసాపేట్ మండలాల పరిధిలోని మూసాపేట్, గాజులరామారం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న సర్వే నంబర్ 348/1 గల పరికి చెరువును అలాగే హిందూ, ముస్లిం స్మశాన వాటికలు దురాక్రమణలకు గురికాకుండా కాపాడాలని కోరారు. భూకబ్జాలపై సమగ్ర దర్యాప్తు చేసి, భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. దానికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ మున్సిల్ వైస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి క్రిష్ణా గౌడ్, రషీద్ పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ వరకాల యాదగిరిని ఘనంగా సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్... ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



చార్మినార్, మేజర్ న్యూస్:హెచ్ యూ జె ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన వరకాల యాదగిరిని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మీడియా అకాడమి చైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మెన్ దేవులపల్లి అమర్, నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ, జాతీయ నాయకులు కల్లూరి సత్యనారాయణ హైద్రాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శిగ శంకర్, కార్యదర్శి షౌకత్ తదితరులు ఘనంగా సత్కరించారు.

# నేడే వన మహోత్సవ కార్యక్రమం

కాప్రా, మేజర్ న్యూస్ . మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ తిరుమల నగర్ కాలనీలో బుధవారం ఉదయం వన మహోత్సవ కార్యక్రమం ,అనంతరం ఎన్టీఆర్ నగర్ రైల్వే ట్రాక్ దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, అన్నపూర్ణ కాలనీ పంచముఖ హనుమాన్ దేవాలయం దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేయనున్నారని , డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ తెలిపారు. అధికారులతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# రుషిల్ డెకర్ లిమిటెడ్. బోర్డ్ 1:10 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్ కోసం ఆగస్టు 09ని రికార్డ్ డేట్‌గా నిర్ణయం..

RUSHIL
DECOR LIMITED
WE'LL MAKE IT

సోమాజిగూడ/మేజర్ న్యూస్:లామినేట్‌లు మరియు ప్లైవుడ్ తయారీలో ప్రముఖమైన పేరు రుషీల్ డెకర్ లిమిటెడ్, దాని బోర్డు తన 1:10 స్టాక్ స్ప్లిట్‌కు ఆగస్టు 09, 2024ని రికార్డ్ డేట్‌గా నిర్ణయించినట్లు ప్రకటించింది. ఇటీవల, బోర్డ్ 1:10 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్‌ను ఆమోదించింది, అనగా రూ. ముఖ విలువ కలిగిన ప్రతి ఈక్విటీ షేర్ యొక్క సబ్-డివిజన్/స్ప్లిట్. %=వ% ముఖ విలువ కలిగిన 10 నుండి 10 ఈక్విటీ షేర్లు. 1. ముందుగా, కంపెనీ దక్షిణ అమెరికాలో తన వ్యూహాత్మక విస్తరణను ప్రకటించింది. ఎగుమతులు ఇప్పటికే 50 దేశాలకు చేరుకోవడంతో, రుషిల్ డెకర్ ప్రపంచవ్యాప్తంగా ఎం.డి.ఎఫ్ కోసం అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటిగా ప్రవేశించడానికి సిద్ధంగా ఉంది. ఇంటర్‌జమ్ బొగోటా సందర్భంగా, రుషీల్ డెకర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్టర్. రుషిల్ ఠక్కర్ బహుళ-బిలియన్ డాలర్ల గ్లోబల్ వుడ్ ప్యానెల్ మార్కెట్‌తో అభివృద్ధి చెందడంపై ఆశాభావం మరియు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్‌జమ్ బొగోటా అనేది ఫర్నీచర్ మరియు వుడ్ టెక్నాలజీ కోసం అంతర్జాతీయ పరిశ్రమల ప్రదర్శన, ఇది మే 14 మరియు 17 మధ్య దక్షిణ అమెరికాలోని కొలంబియాలో నిర్వహించబడుతుంది. భారతదేశంలో ఎం.డి.ఎఫ్ తయారీలో అగ్రగామిగా, రుషీల్ డెకర్ దక్షిణ అమెరికాలో అధిక డిమాండ్‌ను తీర్చడానికి బాగా అమర్చబడి ఉంది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024 జనవరి నుండి మార్చి త్రైమాసికంలో కంపెనీ ఇటీవల 9% వృద్ధిని నమోదు చేసిందనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు.

# అభినందన..



రవీంద్ర భారతిలో రామా చారి బాల పరిమళం లో బాలలను అభినందించిన డాక్టర్.కేవీ రమణా చారి తదితరులు/ముషీరాబాద్ రవీంద్ర భారతి మేజర్ న్యూస్

# పూర్వ వీఆర్వోలను యధా ప్లేస్ కు తీసుకోవాలి

**మాజీ విఆర్ఓల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మాజీ వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో వినతి**



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రెవిన్యూ శాఖ లో కీల్ రోల్ గా ఉన్న వీఆర్వోలను బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనాలోచిత చర్యల వల్ల వివిధ శాఖలకు బదిలీపై వెళ్లిన పూర్వ వీఆర్వోలను యదా ప్లేస్ కు తీసుకోవాలని వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్వోలను రెవెన్యూ శాఖ నుంచి వివిధ శాఖలకు బదిలీ చేయడం సరైన పద్ధతి కాదని విఆర్వోలను యధా స్థానంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో1998 సంవత్సరం నుండి రెవెన్యూ శాఖలో వేరువేరు పేర్లతో వీఆర్వోలుగా పనిచేస్తూ ప్రతి ఏటా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా నిలిచిన మమ్మల్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ ఏకపక్షంగా రద్దుచేసి గత సంవత్సరం జూలైలో రెడీ ఎంప్లాయిమెంట్ పేరుతో లాటరీ ద్వారా 5576 మందిని బలవంతంగా బదిలీ చేశారన్నారు. రెవెన్యూ శాఖలో మమ్మల్ని మిగులు సిబ్బందిగా నిర్ధారించి రీడిఎంప్లాయిమెంట్ బదిలీ చేయడంతో పలు శాఖలలో మా హోదాలను మా హక్కులని హరించబడతాయన్నారు. అనుభవజ్ఞులైన పూర్వ విఆర్ఓ లను రెవెన్యూ శాఖలోకి వెనక్కి రప్పించి విలేజ్ ఎస్టాబ్లిష్మెంట్ సృష్టించి పోస్టులో సర్దుబాటు చేసినట్లయితే ఏకకాలంలో సిబ్బంది కొరత తీరుతుందని, తద్వారా రాష్ట్ర ఖజానా పైన ఎలాంటి ఆర్థిక భారం ఉండబోదన్నారు. ధరణి కమిటీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనికోరారు. రెవిన్యూ శాఖలోని మా గత అనుభవాన్ని పరిగణించి ఒక సమగ్ర న్యాయబద్ధ పరిష్కారం చూపి రెవెన్యూ శాఖ ప్రతిష్ఠతకు కృషి ఈ సందర్భంగా కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ విఆర్వోలు పాండు, మల్లేశం, విజయ్ కుమార్, శ్రీనివాస్, నాగయ్య, రామచంద్రయ్య, నాగేశ్వరరావు, సత్తమ్మ తదితర మాజీ వీఆర్వోలు పాల్గొన్నారు.

# మాగి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్గా ఎండి షాదుల్ ఎంపిక



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలో మాగి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గా ఎండి షాదుల్ సబ్ ను ఎంపిక చేశారు నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల్ జంగి.బి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షాదుల్ సాబ్ ను రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్ మంగళవారం నాడు మాగీ షుగర్ ఫ్యాక్టరీ కి సంబంధించిన సిడిసి చైర్మన్ ఎంపిక చేస్తున్నట్లు ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా షాదుల్ సబ్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర ఐటి అండ్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వారితోపాటు డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు షుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం రైతుల అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన పత్రికా విలేకరులతో తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్**





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వర్షాకాలం దృష్ట్యా జిల్లా లో సీజనల్ వ్యాధులు, డయేరియా, డెంగ్యూ మరియు ఇతరత్రా వ్యాధులు భారిన పడకుండా ప్రతి ఒక్కరినీ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షత జరిగింది. ముందుగా ప్రోగ్రామ్ ఆపిసర్ డాక్టర్. విజయ రాణి వర్షకాలం లో ఎదుర్కునే చర్యల గుర్చి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశం లో ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రతి గ్రామములో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేయాలని, ఎవరికైనా డయేరియా తో బాధపడుతున్నట్లయితే వెంటనే తగు చర్యలు తీసుకొని ఎలాంటి ప్రాణహాని లేకుండా కాపాడాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మరియు పాఠశాలలో వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ముఖ్యంగా చేతుల శుభ్రత పైన వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో, జిపి లో తగినన్ని ఓఆర్ఎస్ మరియు జింకు టాబ్లెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లాలో రక్షిత మంచినీరు సరఫరా చేసే విధంగా సంబంధిత నీటిపారుదల శాఖ వారు చర్యలు తీసుకోవాలని అలాగే క్లోరినేషన్ ప్రక్రియ సైతం పర్యవేక్షణ చెయ్యాలని, ఆశా కార్యకర్త గ్రామంలో డయేరియాతో బాధపడుతున్న వారిని గుర్తించి లైన్ లిస్టును సిద్ధం చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి, ఏం ఆర్ ఓ ,ఏం పి డి ఓ లకు ఇవ్వాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ లలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో సాధారణంగా అంటూ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నది కాబట్టి అందులో ప్రధానంగా డయేరియా ఎక్కువైతే ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని ,ఎవరికైనా డయేరియా లక్షణాలు ఎక్కువ ఉన్నట్లయితే వెంటనే వారిని ఉన్నతమైన ప్రభుత్వ దవాఖానకు పంపాలని ,ప్రతి ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి ఒక్కరూ ఈ డయేరియాను అంతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమము ఆగస్టు 31 వరకు నిర్విరామంగా జరుగుతుందని తెలిపారు. డయేరియా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు తీసుకొని ఆరోగ్యంగా ఉండేటట్లు సహకరించాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ఎచ్ఓ డా. పుట్ల శ్రీనివాస్, డిఆర్డిఎ పీడి జయదేవ్ ఆర్యా, డిపిఓ దేవకి దేవి, డీడబ్ల్యూవో శారద, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్లుఎస్ ఈఈ గిరిధర్, మున్సిపల్ కమిషనర్లు, ఆర్సిఓ నిర్మల, డిప్యూటీ డిఎంఅండ్ఎచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# భవాని మాతను దర్శించుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖే నియోజకవర్గంలోని కంగ్టి మండల్ ముకుంద్ తండా పంచాయతీ లో తండా వాసులు నిర్వహించిన భవాని మాత పూజలో మంగళవారం పాల్గొని అమ్మ వారికి పూజలు చేసి హారతి తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కి తండా పెద్దలు శాలువా తో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ సర్దార్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ రాథోడ్ మైపతి నాయక్ పిఏసిఎస్ డైరెక్టర్ వైద్యనాథ్ పాటిల్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి ప్రకాష్ రాథోడ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్ర వాల్**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలోని నేషనల్ హైవే నిర్మాణ ప్రాంతమైన మిట్టపల్లి నుండి జిల్లా పరివాహక ప్రాంతం వరకు రోడ్డు వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ గుర్చి సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ సమావేశం నిర్వహించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అటవీశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా గ్రామపంచాయతీ శాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మిట్టపల్లి నుండి జిల్లా పరివాహక గ్రామాల వరకు సుమారు 14 గ్రామాలలో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పూర్తయిన రోడ్డు వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పెట్టేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. దాదాపు 14000 మొక్కలు పెట్టేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. కొత్త రోడ్డు పక్కన లాండ్ లెవెలింగ్ చేసి ఫారెస్ట్ నుండి మొక్కలు పెట్టే ప్రాంతాలకు మొక్కలను రవాణా చేయాలని నేషనల్ హైవే అధికారులకు తెలిపారు. చాలు చేసిన ప్రాంతాలలో మార్కింగ్ చెయ్యాలని అడవి శాఖ అధికారులకు, మార్కింగ్ చేసిన ప్రాంతాల్లో ఫిట్టింగ్, మొక్కలను పెట్టడం, ట్రీ గార్డ్ అమర్చడం మరియు మెయింటెనెన్స్ బాధ్యత పూర్తిగా గ్రామపంచాయతీ అధికారులదే, రోడ్డు నిర్మాణం పూర్తయిన ప్రాంతాన్ని మొత్తం ఒకసారి పర్యవేక్షణ చేయాలని డిఆర్డిఏ కూడా మరియు ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు వారి పరిధిలో గల రోడ్డు వెంబడి మొక్కలను అత్యంత శ్రద్ధ తీసుకొని ఏపుగా పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య జిల్లా గ్రామపంచాయతీ అధికారి దేవకీ దేవి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారికి హాస్పిటల్ ఖర్చు నిమిత్తం లక్ష రూపాయలు అందజేసిన త్రిష దామోదర్



రాయికోడ్, మేజర్ న్యూస్; ఆంథోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలోని సంగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎ.మాణిక్యరెడ్డి కూతురు స్వరక్షిత చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి తో బాధపడుతున్న విషయం తెలుసుకున్నా త్రిష దామోదర్ నాయకురాలు మంత్రి దామోదర్ రాజనర్సింహ తనయురాలు ఆందోల్ ముద్దు బిడ్డ త్రిషమ్మ మానవత్వం చాటుకుని తన వంతుగా ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని తక్షణమే తమ వంతు సహాయం కింద 1 లక్ష రూపాయిలు అందించడం జరిగింది అదేవిధంగా బంజారాహిల్స్ లోని రెయిన్బో ఆసుపత్రి వైద్యా సిబ్బంది తో మాట్లాడి చిన్నారికి మేరుగైన వైద్యం అందించాలి అని కోరడం జరిగింది వారి కుటుంబం త్రిష దామోదర్ కి ధన్యవాదాలు తెలిపారు.